నత్తనడకన 'కేజీబీవీ' నిర్మాణం

- ముప్కాల్‌లో 2021లో ప్రారంభమైన విద్యాలయ భవనం పనులు
- ఇప్పటికీ పూర్తికాని వైనం


ముప్కాల్‌లో నిర్మిస్తున్న కేజీబీవీ భవనం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. కేజీబీవీ కోసం 2021లో అప్పటి ప్రభుత్వం రూ.3.5కోట్ల నిధులు మంజూరు చేసింది. అదే సంవత్సరం పనులు ప్రారంభించగా, ఇప్పటికీ కొనసాగుతునే ఉన్నాయి. దీంతో వచ్చే విద్యాసంవత్సరం ఆరంభానికైన భవనం సిద్ధమయ్యేనా అంటు విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

భవనం గోడలకు సిమెంట్ ప్లాస్టరింగ్ పూర్తి చేశారు. సిమెంట్ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. అలాగే పై అంతస్తులో టైల్స్ పని కూడ పూర్తయింది. కరెంట్, ప్లంబింగ్, కింద బండరాయి పనులు చేపట్టాల్సి ఉంది. కాంట్రాక్టర్‌కు బిల్లుల రాకపోవడం వలన పనులు ముందుకు సాగడం లేదని సమాచారం. అంతేకాకుండ ప్రస్తుతం నిర్మిస్తున్న భవనం పంట పొలాల మధ్య ఉంది. ముప్కాల్, కొత్తపల్లి రోడ్డు నుంచి అరకిలోమీటర్ రోడ్డు పంట భూముల నుంచి ఉంది. కానీ రహదారి సరిగా లేకపోవడంతో సామగ్రిని చేరవేయుటకు తీవ్ర ఇబ్బంది అవుతోందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

అద్దెభవనంలోనే పాఠశాల..

నూతన మండలాల ఏర్పాటులో భాగంగా 2018లో ముప్కాల్ మండలంగా ఏర్పడింది. ఆ తరువాత విద్యాసంవత్సరం నుంచి కేజీబీవీ పాఠశాలను మండల కేంద్రంలో ప్రారంభించారు. అప్పటి నుంచి అద్దె భవనంలో కొనసాగుతుంది. కేజీబీవీ పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు వసతి కూడ పాఠశాల వద్దనే కావడం వలన ఎక్కువ గదులు అవసరం ఉంటుంది. కానీ అద్దె భవనంలో కొనసాగడం వలన విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి విద్యాలయం భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, పూర్తిచేయాలని, రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

ముప్కాల్ కేజీబీవీ భవన నిర్మాణ పనులు వేగంగా సాగకపోవడంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పనులు వేగవంతం చేసి ఈ డిసెంబర్‌లోనే అందిస్తామన్నారు. కానీ ఇప్పటికీ పూర్తి కాలేదు. అద్దె భవనంలో అనేక ఇబ్బందులు ఉన్నాయి.

– వినోద, ఎస్‌వో, కేజీబీవీ, ముప్కాల్

జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్


రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో జీపీ కార్మికులు


బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో..

రుద్రూర్: మండలంలోని జీపీ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాని పిలుపునివ్వగా, హైదరాబాద్ వెళ్లనున్న జీపీ కార్మికులను ముందస్తుగాఅదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ధర్నా వెళ్లనున్న తమను అరెస్ట్ చేయడం సరికాదని కార్మికులు అన్నారు.

బోధన్‌టౌన్(బోధన్): కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్‌కు తరలివెళుతున్న టీయూసీఐ నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఈసందర్భంగా టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. ధర్నాకు వెళుతున్న తమను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.

వర్ని/నవీపేట్: చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్మికులు తరలి వెళ్లకుండా పోలీసులు మంగళవారం వర్నిలో వారిని అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం వారిని వదిలివేశారు. అలాగే నవీపేట్ లోనూ కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

కారోబార్ల ముందస్తు అరెస్టు

మోర్తాడ్: కారోబార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 'చలో హైదరాబాద్' నిరసనకు మోర్తాడ్ కారోబార్లు వెళుతుండగా మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు.


మోర్తాడ్ పోలీసు స్టేషన్‌లో..


వర్నిలో..

లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలి


ఆర్మూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బోధన్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్/బోధన్/బోధన్‌టౌన్(బోధన్): లచగర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆర్మూర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అలాగే బోధన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు వినతిపత్రం అందజేసి, నిరసన చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతన్నల చేతులకు బేడీలు వేయడం, జైళ్లలో బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేయడం ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని విమర్శించారు.

ఆరు నెలల కాలంగా లగచర్ల రైతులను ఇబ్బందులకు గురి చేయడమే కాక చిత్రహింసలు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. నాయకులు గౌతం ప్రసాద్, సత్యవతి, పూజనరేందర్, రవీందర్ యాదవ్, అగ్గుక్రాంతి, జన్నపల్లి రంజిత్, సుంకరి రవి, గణేష్, అర్షద్, సుబాష్, అశోక్, కళ్యాణ్, స్వరూప, శారద, రాము, కిషోర్, బెంజర్ గంగారాం, రజాక్, రవిశంకర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, నరేష్ కుమార్, అమ్మద్, విద్యాసాగర్, సాగర్, అఖిల్, నసీర్ పటేల్, వినోద్ ఉన్నారు.

క్లుప్తంగా

ప్లాస్టిక్ వాడితే జరిమానా



ఆర్మూర్: పట్టణంలో సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వాడకుడదని, ఒకవేళ వాడితే జరిమానా విధించి, చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ విక్రయిస్తున్న పలు దుకాణాల్లో మంగళవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి జరిమానా విధించారు. సింగిల్‌యూస్ ప్లాస్టిక్ బ్యాగులు వాడితే మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. శానిటరి ఎస్సై గజానంద్, సిబ్బంది ప్రశాంత్, రవి, అర్జున్, రాము, సంతోష్ పాల్గొన్నారు.

పాఠాలు అర్థమయ్యేలా బోధించాలి



మాక్లూర్: బాధ్యతాయుతంగా పని చేస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ లెక్చరర్లను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి, లెక్చరర్ల బోధన విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ గంగారాం, లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటినుండే తగు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

వివరాలను పక్కాగా నమోదు చేయాలి



ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలను యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్‌లోని 30, 31, 12, 13వ వార్డుల్లో మున్సిపల్ అధికారులు చేపడుతున్న సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సూపర్‌వైజర్ అధికారి శేఖర్, సానిటరి ఎస్సై గజానంద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం బోధన్ డివిజన్ షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను గురించి వివరించారు. మహిళలు భద్రత కోసం టీ-సేఫ్‌యాప్, డయల్ 100, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, పలు చట్టాలను గురించి షీం ప్రతినిధులు వివరించారు. షీటీం ప్రతినిధులు విజయ్, సుజాత, సిబ్బంది ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వర్ని: మోస్రా పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం ఆశా వర్కర్ల బస్సు జాత కార్యక్రమ వాల్ పోస్టర్లను ఆశా వర్కర్ల యూనియన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరగబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈమే రకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న బస్ జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న ఆశా వర్కర్ల బస్ జాత నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, ఎన్టీఆర్ చౌరస్తాలో జరగబోయే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాణి, నాయకులు పుష్ప, స్వాతి, స్రవంతి పాల్గొన్నారు.

కాలువ భూమిని కాపాడండి

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో వరద కాలువ భూమిని కాపాడాలని స్థానిక వీడీసీ సభ్యులు మంగళవారం ప్రాజెక్ట్ ఈఈ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ భూమిలో మళ్లీ ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా పెన్షనర్స్ డే


ఆర్మూర్‌లో విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న లయన్స్ నవనాథపురం సభ్యులు


బోధన్‌లో మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు మురహరి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోగల పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం పెన్షనర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గ సభ్యులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అసిస్టెంట్ ట్రెజరర్ అధికారి రాములు, ఫైర్ ఆఫీసర్ మధుసుధన్‌రెడ్డి, క్లబ్ ప్రతినిధులు పృథ్వీరాజ్, శశిధర్‌రెడ్డి, శ్రీధర్, చెన్నరవి, తిరుపతి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం డివిజన్ శాఖ అధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏటీవో (అసిస్టెంట్ ట్రెజరరీ ఆఫీసర్) పుష్ప హాజరై, మాట్లాడారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. సంఘ అధ్యక్షులు మురహరి, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, ప్రతినిధులు కె.సాయిలు, సత్యనారాయణ, షేక్ ఇస్మాయిల్,బాబురావు, ముత్తెన్న, భూమన్న, బాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో మంగళవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల సంఘ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షనర్ల కోసం డీఎస్ నఖరా చేసిన కృషి అనిర్వచనీయమైందన్నారు. పెన్షనర్లు అంజయ్య, గోపినాథ్, ఒడ్డెన్న, ధర్మపురి, లింగం, వెంకటేశ్వర్లు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.


ముప్కాల్‌లో మాట్లాడుతున్న పెన్షనర్లు

ఉపాధి పనుల పరిశీలన



మోర్తాడ్: భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్‌లో సాగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ పరిశీలించారు. నర్సరీలు, పశువుల షెడ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఏపీవో నర్సయ్య, కార్యదర్శులు రజిత, గణేష్, ఉపాధిహామీ సిబ్బంది పూర్ణచంద్, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



మోర్తాడ్: విద్యార్థులకు మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సూచించారు. ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఆయన విద్యార్థులకు వడ్డించారు. నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని వెల్లడించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



వేల్పూర్: మండలస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డితో కలిసి మండలస్థాయి అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మండల పరిషత్, విద్యాశాఖ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ఇతర పనులపై అధికారును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అలసత్వం చేయకుండా పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో బాలకిషన్, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంఈవో రేణుక, ఈజీఎస్ ఏపీవో అశోక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంతమల్లన్నకు నైవేద్యాలు

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ సంతమల్లన్న స్వామికి మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. జాతర జరిగిన మరునటిరోజు నైవేద్యాలు సమర్పించుకోవడం సంప్రదాయంగా నిర్వహిస్తారు. గ్రామస్తులు, ఇతర మండలాల గ్రామలకు చెందిన భక్తులు తమ కుటుంబ సమేతంగా వచ్చి నైవేద్యాలు సమర్పించుకున్నారు. పసుపు పండించే రైతులు పసుపు కొమ్ములను సమర్పించారు.

108 అంబులెన్స్ సేవలపై అవగాహన

రుద్రూర్: పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో 108 అంబులెన్స్ ద్వారా అందిస్తున్న సేవలపై మంగళవారం సిబ్బంది అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాలకు గురైనపుడు ప్రజలకు సాయం చేయడానికి అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంటాయని అన్నారు. సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

కాలువలో నాచు.. నీటి సరఫరాకు అడ్డు

కాకతీయ కాలువలో నీటిపై పేరుకుపోయిన నాచు



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేసే కాకతీయ కాలువ నీటిలో నాచు పూర్తిగా పేరుకుపోయింది. దీంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయంగా మారింది. కాకతీయ కాలువ నీటి ఆధారంగా పంపుసెట్లు బిగించుకున్న రైతులకు మాత్రం నిత్యం చుక్కలు కనిపిస్తున్నాయి. పైపుల వద్ద నాచు అడ్డురావడంతో నీటి సరఫరా కావడం లేదని వారు వాపోతున్నారు. చెత్త కూడ తోడవడంతో మరింత ఇబ్బందిగా మారింది. ప్రతి సంవత్సరం ఖరీఫ్, యాసంగీ సీజన్ ప్రారంభంలో కాలువలో చెత్త ను తొలగించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మిస్‌యూ (తెలుగు) - 11.00, 7.30 10.20 పని (తెలుగు) -1.50 ఫియర్- 4.55
స్క్రీన్-2 -	పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-4 -	పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-1.30.7.00
స్క్రీన్-2	పుష్ప-2-11.00.4.30. 10.00
స్క్రీన్-3	మిస్‌యూ(తెలుగు)-10.40.1.20. 7.50.10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00.2.05. 6.10.10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10.9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	72,890		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

నూతన ఎస్సైకి సన్మానం



నందిపేట్(ఆర్మూర్): నందిపేట నూతన ఎస్సై చిరంజీవిని మంగళవారం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా సన్మానించారు చేశారు. నాయకులు నాగ సురేష్, గాండ్ల నర్సాగౌడ్, గంగాధర్ గౌడ్ హరీష్‌గౌడ్, హనుమాండ్లు, బైండ్ల ప్రశాంత్, గుండు హరీష్, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, మెండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య చైతన్య సదస్సు



మాక్లూర్: మండలంలోని మాణిక్‌బండార్ ప్రభుత్వ పాఠశాలతోపాటు దాస్‌నగర్‌లోని మహత్మజ్యోతి భాపూలే, సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ, ఇంటర్ కళాశాలల్లో మంగళవారం ఆరోగ్య చైతన్య సదస్సు నిర్వహించారు. హోలీ మేరీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సిద్దార్థ్‌రెడ్డి ఆరోగ్య సూత్రాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రీతిరెడ్డి, వెంకటరమణ, అనిత పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



ఆర్మూర్‌టౌన్: పెర్కిట్, మామిడిపల్లిలో యాచకులకు, వృద్ధులకు, అభాగ్యులకు మంగళవారం రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌పవార్, నరహరి, శ్రీధర్, సభ్యులు ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, మక్కల సాయినాథ్ పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో ప్రతిభ



రుద్రూర్: అదిలాబాద్‌లో ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాల పోటీల్లో కోటగిరి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థినులు అమృత, హలావత్ భూలి, కానుగుల సాత్విక పాల్గొని ఐదో స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

ఉత్తమ క్రీడాకారిణికి అభినందన



రెంజల్(బోధన్): రెంజల్ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థిని వైష్ణవి రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపినట్లు పీడీ ప్రవీణ్ తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం విద్యార్థినిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ఎస్‌జీఎఫ్ అండర్ 19 విభాగంలో విద్యార్థి బ్రోస్ (3వ స్థానం) సాధించినట్లు తెలిపారు.

దుస్తుల పంపిణీ



రెంజల్(బోధన్): అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాల, బాలికలకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాంలను మంగళవారం ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు తుది జాబితాను నోటీసు బోర్డుపై ఏర్పాటు చేశారు. కళ్యాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించారు.

ఘనంగా సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



వర్ని: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఉమ్మడి వర్ని మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా మండల కేంద్రాల్లో అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బుజ్జన్న, ప్రదీప్, గఫర్, సత్యనారాయణ పాల్గొన్నారు.